క్లుప్తంగా

రూ.5.96 కోట్లతో మన ఊరు -మన బడి పనులు

నడిగూడెం : కోదాడ డివిజన్ పరిధిలోని నడిగూడెం, మునగాల, మోతె మండలాలలో రూ .5.96 కోట్లతో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ డీఈ పాండునాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మరుగు దొడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఏఈ రంగారావు, మన ఊరు -మన బడి ప్రత్యేక ఏఈ వసంత, ఎండీ.అఫ్జల్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నడిగూడెం ఎస్‌ఐ ఏడుకొండలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు ఓటీపీలు అడిగినా, ఆన్‌లైన్ ద్వారా ఎవరైనా సమాచారం అడిగినా ఇవ్వవద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానం

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో స్వయంభు వెలసిన శ్రీబాల ఉగ్రనరసింహ నూతన ఆలయ నిర్మాణానికి ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా మంత్రి జగదీశ్‌రెడ్డిని ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు కోరారు. ఈమేరకు బుధవారం ఆయనను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. స్థానికులు, భక్తుల విరాళాలు దాదాపు రూ.6 కోట్లతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో స్థానికులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని వారు కోరారు.

షర్మిలతోనే సుపరిపాలన

నడిగూడెం : వైఎస్సార్‌టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ఆ పార్టీ కోదాడ నియోజక ఇన్‌చార్జ్ పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మళ్లీ గడప గడపకు చేరాలంటే వైఎస్సార్‌టీపీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు, మండల అధ్యక్షుడు ఎస్‌కే.రహీం, పందిరి లక్ష్మీనర్సింహారెడ్డి, దున్నా రవి, శ్రీకాంత్‌రెడ్డి, పవన్, లక్ష్మయ్య, అభి, వంశీ, వెంకన్న, వీరబాబు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి కృషి

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్ల గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు అన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.20 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో బుధవారం చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ క్రిష్ణంరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు నాగయ్యయాదవ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కాశయ్య, జూనియర్ పంచాయతీ కార్యదర్శి నరేష్, ఎఫ్‌ఏ భిక్షం, హుస్సేని ఉన్నారు.

నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం దొండపాడులో శ్రీతిరుపతమ్మ కల్యాణోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ తిరుపతమ్మ ఆలయం వద్ద ఉన్న నాగేంద్ర స్వామికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ తిరుపతమ్మ వారి రథోత్సవం, ఊరేగింపును పూ జారులు వైభవంగా నిర్వహించారు. అనంత రం ఆలయం వద్ద మహిళలకు వివిధ పోటీలు నిర్వహించారు. కాగా ఆలయం వద్ద ఎద్దుల పందేలు కొనసాగుతున్నాయి. ఆలయ చైర్మన్ గున్నం రమాదేవి, ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా చెట్ల నరికివేత



హుజూర్‌నగర్‌లోని మార్కెట్ యార్డు వద్ద నరికిన చెట్లు

హుజూర్‌నగర్ : చెట్లను పెంచి వాటిని సంరక్షించాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నా మున్సిపాలిటీలో కొందరు మాత్రం ఇష్టానుసారం చెట్లను నరికి వేస్తున్నారు. అయినా అధికారులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ప్రహరీ వెంట ఉన్న చెట్లను నరికి అక్కడే వదిలేశారు. చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా చెట్లు నరికిన విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



హుజూర్‌నగర్‌లో మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



కోదాడ : సన్మానం పొందిన మహిళలతో మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష



కోదాడరూరల్ : స్త్రీనిధి రుణాల చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

హుజూర్‌నగర్ : మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు వడ్డీ లేని రుణాల కింద రూ 12.14 కోట్లు, శ్రీనిధి పథకం ద్వారా రూ.36.34 కోట్లు, కల్యాణలక్ష్మి పథకం ద్వారా రూ.60.69 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. అనంతరం మహిళ ప్రజాప్రతినిధులు, ఉద్యోగస్తులు, ఉత్తమ మహిళలను సన్మానించారు. ప్లంబర్‌గా పనిచేస్తూ పది మందికి ఉపాధి కల్పిస్తున్న దుర్గమ్మను ఎమ్మెల్యే అభినందించారు. ఆర్డీఓ వెంకారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి రజిత, ప్రజాప్రతినిధులు గెల్లి అర్చన, పెండెం సుజాత, జ్యోతి, చంద్రకళ, పార్వతి, స్వప్న, అధికారులు జయశ్రీ, సరిత, శాంతకుమారి, విజయలక్ష్మి, తహసీల్దార్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో..

ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల, బాలిక భద్రతపై అవగాహన కల్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదె నరసయ్య, గీత, స్వప్న, విజయ్, రాము పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ మహిళా కన్వీనర్ రమణ, రాష్ట్ర అధికార ప్రతినిధి దేశగాని సాంబశివగౌడ్, మంద రవి, నాయకులు నవీన్‌కుమార్, ఉపేందర్, సుబ్బు గౌడ్, కె.నర్సింహారావు, రామస్వామి పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి..

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక అధ్యక్షురాలు లీలావతి అన్నారు. బుధవారం పట్టణంలోని మహిళా దినోత్సవంలో మాట్లాడారు. అర్చన దేవి, దీప, అరుణకుమారి, నవ్య, నాగరాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కేక్ కట్ చేసి మహిళలకు మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో ఎ మ్మెల్యే సతీమణి రజిత, బీఆర్‌ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మ, కౌన్సిలర్లు ఫణికుమారి, అట్లూరి మంజుల, నాయకురాళ్లు స్వప్న, దీప, విజయ, రేష్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే మహిళలకు న్యాయం

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల మహిళలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని తమ్మర సీతారామ ఫంక్షన్ హాల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.13 కోట్ల 56 లక్షలు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు రూ.40 లక్షలు, శ్రీనిధి రుణాలు రూ.35కోట్ల 80 లక్షలు, కల్యాణలక్ష్మి పథకం చెక్కులు రూ.కోటి 53 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. పలు శాఖల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, ఎంపీపీలు జెడ్పీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోదాడ మున్సిపాలిటీలో..

కోదాడ : కోదాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపాలిటీలో వివిధ రంగాలలో సేవలందించిన వారిని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష ఘనంగా సన్మానించారు. అలాగే కోదాడ మాజీ ఎమ్మెల్యే, కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ప్రగతి మహిళా మండలిలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో పలువురిని సన్మానించారు.

రామాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, సర్పంచ్ మీసాల గంగా లింగయ్యను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానం

హుజూర్‌నగర్‌రూరల్ : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ అభివృద్ధి చెందుతున్నారని వైఎస్సార్‌టీపీ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని వేపలసింగారంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మఠంపల్లి మండల అధ్యక్షుడు బలుసుపాటి రవి, నాయకులు నాగిరెడ్డి గోవిందరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు ప్రభుత్వం పెద్దపీట..

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిషత్‌కార్యాలయంలో మహిళా దినోత్సవంలో ఎంపీటీసీ శాంతకుమారితో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పని చేసే మహిళా ఉద్యోగులను సన్మానించారు. సీనియర్ అసిస్టెంట్ పోరెడ్డి చంద్రకళ, ఏపీఓ శైలజ, ఆపరేటర్ సాయిలక్ష్మి, టీఏ అరుణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పురోగతిలో మహిళలదే కీలకపాత్ర

హుజూర్‌నగర్‌రూరల్ : సామాజిక పురోగతిలో మహిళలదే కీలకపాత్ర అని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని అమరవరంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ గుజ్జుల సుజాత, వార్డు సభ్యులు కవిత, ధనమ్మ, కార్యదర్శి సైదులు, విజయలక్ష్మి, అరుణ, స్వరూప పాల్గొన్నారు.

నేరేడుచర్లలోని పాఠశాలల్లో..

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని శ్రీ అంజలి, ప్రగతి ఇంగ్లిష్ మీడియం స్కూళ్లల్లో అంతర్జాతీయ మహిళా



కోదాడ : మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు నివాసంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఆలక సైదిరెడ్డి, కొప్పుల భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు సుంకరి క్రాంతికుమార్, రంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ముఖ్య అతిథులుగా పాల్గొని కార్మిక సంఘం మహిళలను సన్మానించారు. సీఐటీయూ మండల కన్వీనర్ రమ్మియా, వెంకటేశ్వర్లు, సుజిత, గోవిందు, వెంకటేశ్వర్లు, శాంతమ్మ, పద్మ, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మేళ్లచెరువు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు అన్నారు. బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రామాపురంలో ఎంపీపీ పద్మ సైదేశ్వరరావు కేక్ కట్ చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఇమ్రాన్, ఈఓ నారాయణరెడ్డి, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా డైరెక్టర్లను సన్మానించారు. ఆ సంఘం చైర్మన్ పుట్టా రమేష్, సీఈఓ యలమందరావు, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలం

హుజూర్‌నగర్ : మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్‌టీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మర్రి యశోద అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ టీపీ మహిళా నాయకురాళ్లు సునిత, రాధ, ఝాన్సీ, భవాని, సక్కుబాయి, చంటి, భాగ్యమ్మ, మీరమ్మ, ఆదెమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయమ్మ సేవలు అభినందనీయం

మునగాల : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమం వ్యవస్థాపకురాలు,



మునగాల : నాగిరెడ్డి విజయమ్మను సత్కరిస్తున్న వేమూరి సత్యనారాయణ

సామాజిక సేవకురాలు నాగిరెడ్డి విజయమ్మను బుధవారం నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా వృద్ధులు, మానసిక వికలాంగులను చేరదీసి సేవచేస్తున్న విజయమ్మ సేవలు అభినందనీయమన్నారు. అలాగే ఆశ్రమంలో సేవలందిస్తున్న పూలమ్మను నరసింహాపురానికి చెందిన వార్డు సభ్యురాలు శ్రీలత సత్కరించారు. కార్యక్రమంలో చెరువుపల్లి లింగయ్య, సతీష్, జహిదా పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో..

మునగాల : మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇనుగుర్తి వీరాచారి, కృష్ణమాచారి, సభ్యులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మునగాల : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సాయిఈశ్వరి, మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని పాఠశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సత్కరించి బహుమతులు అందజేశారు. పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి సైదులు, ఉపాధ్యాయులు మీర్‌సాహెబ్, ఆర్‌వీఆర్ ప్రసాద్, సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రవరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో..

కోదాడరూరల్ : మండలంలోని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లతో పాటు ఆశ, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో సీఈఓ హుస్సేన్, సుభాష్‌రెడ్డి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఆశీర్వాదం, ఎలిశమ్మ, రవి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో..

గరిడేపల్లి : గరిడేపల్లిలో వాసవీ, వనితా గ్రేటర్ క్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, ఎంపీపీ పెండెం సుజాత, వంగవేటి శ్రీలక్ష్మి, ఎంపీటీసీ కడియం స్వప్న, హెల్త్ సిబ్బంది సంతోషి, రమ్యలను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత, రమాదేవి, రాధిక, గురుమూర్తి, ప్రసాద్, సతీష్, పద్మ, వీరస్వామి, శ్రీను తదితరులున్నారు.



మేళ్లచెరువు : రామాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ పద్మ, తదితరులు



నడిగూడెంలో సహకార సంఘం మహిళా డైరెక్టర్లను సన్మానిస్తున్న పాలకవర్గం



గరిడేపల్లి : మహిళలను సన్మానిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు



నేరేడుచర్ల : అంజలి స్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల డైరెక్టర్ క్రాంతికుమార్



మఠంపల్లి : మఠంపల్లిలో కార్మిక మహిళలను సన్మానిస్తున్న సోమయ్యగౌడ్, తదితరులు



హుజూర్‌నగర్‌రూరల్ : మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న సుతారి శ్రీనివాసరావు



హుజూర్‌నగర్ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకురాలు



చిలుకూరు : రామాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో వైస్ ఎంపీపీ, సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

10 న 'చలో హైదరాబాద్'

హుజూర్‌నగర్ : తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ బచావో పేరుతో మార్చి 10న చేపట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం చలో హైదరాబాద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను హుజూర్‌నగర్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మి, భిక్షం, మురళి, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



దొండపాడులో కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం దొండపాడులో శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్యల కల్యాణోత్సవాన్ని మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి- రజిత దంపతులు పీటలపై ఆశీనులై స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గున్నం రమాదేవి నాగిరెడ్డి, ధర్మకర్తలు గున్నం మాధవి, విజయభాస్కర్‌రెడ్డి, గృహలక్ష్మీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

రేబల్లెలో..

రేబల్లెలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణాన్ని మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు పూజారులు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు భక్తులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయిలో శ్రీ సంతాన వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని పెళ్లికుమారుడిగా అలంకరించి గరుడ వాహనంపై, అమ్మవారిని పల్లకీలో ఉంచి దివిటీ ఉత్సవం, ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, సంధ్య దంపతులు, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ గుర్వమ్మ, ధర్మకర్తలు నరసింహారావు నిర్మల, మహేష్- కన్యాకుమారి దంపతులు, ప్రజలు పాల్గొన్నారు.

బండపాలెంలో..

పట్టణ పరిధిలోని బండపాలెంలో శ్రీబాలాజీ వేంకటేశ్వరరావు స్వామి కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈట చలపతి, నరేష్, రాధాకృష్ణ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రామాలయంలో ఎమ్మెల్యే పూజలు

గరిడేపల్లి : మండలంలోని ఎల్‌బీనగర్‌లో నూతనంగా నిర్మించిన రామాలయంలో బుధవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట నాయకులు తదితరులున్నారు.

ఆలయ చైర్మన్‌కు సన్మానం



వెంకటేశ్వరావు సన్మానిస్తున్న స్నేహితులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన సాతులూరి వెంకటేశ్వరావును, ధర్మకర్తలను బుధవారం ఆయన స్నేహితులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాల్వ చిన వెంకటేశ్వరావు, హనుమంతు, ఉపేందర్‌రావు, శ్రీనివాసరావు, ఉపేందర్, వీరేశ్వరరావు, సత్యనారాయణ, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

సైదులుకు నివాళి

కోదాడరూరల్ : మండలంలోని గణపవరానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుక్కడపు సైదులు గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఆయన మృతదేహాన్ని పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి , మాజీ సర్పంచ్ వెంకట్రావమ్మ రాంరెడ్డి, అన్నపూర్ణ సీతరాంరెడ్డి, నాగప్రసాద్, సత్యం, నారపరెడ్డి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఉత్తమ్ పరామర్శ

అనంతగిరి : మండల పరిధిలోని మొగలాయికోటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగారెడ్డి వెంకటరెడ్డి (ఎయిర్ ఫోర్స్) భార్య సింగారెడ్డి జయలలిత ఇటీవల మరణించారు. బుధవారం సింగారెడ్డి వెంకటరెడ్డిని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కోదాడ పట్టణ అధ్యక్షుడు రామారావు, బాపూజిరెడ్డి, భద్రారెడ్డి, వీరబాబు, జ్ఞానేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీతారెడ్డికి పరామర్శ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఇటీవల అనారోగ్యానికి గురైన చింతలపాలెంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు మోర్తాల సీతారెడ్డిని మంగళవారం రాత్రి ఎంపీ



అనంతగిరి : మొగలాయికోటలో వెంకటరెడ్డిని పరామర్శిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నాయకులు ఇంద్రారెడ్డి, కొండారెడ్డి, సౌమ్య, అనివిరెడ్డి, వి.నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

సామ్రాజ్యవాద విష సంస్కృతిని వ్యతిరేకిద్దాం

గరిడేపల్లి : సామ్రాజ్యవాద విష సంస్కృతిని వ్యతిరేకిద్దామని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రగతి శీల యువజన సంఘం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శిగా కామళ్ల సుందరయ్య, కోశాధికారిగా వల్లపుదాసు నరేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని బుధవారం గ్రామంలో ఆ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు మీసాల వెంకటేశ్వర్లు, మేకల కనకరావు, వల్లభదాసు రాజు, పీటడబ్ల్యూ, ప్రగతి శీల మహిళా సంఘం



నూతన ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న నాయకులు, మహిళలు

నాయకురాలు రాజేశ్వరి, దుర్గ, భాగ్యం, భవాని, నాగేశ్వర్‌రావు, తదితరులున్నారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం

● ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నేరేడుచర్ల : సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్య పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిళల హక్కులను గౌరవిస్తుందన్నారు. సీఎం సహకారంతో నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా మార్చడంతో పాటు పాలకవీడులోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు 25 కోట్లతో రోడ్లు, డ్రెయినేజీలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం వైద్యసిబ్బంది, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్పీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల



నేరేడుచర్ల మున్సిపాలిటీలో కౌన్సిలర్లు, పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

జ్యోతి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, జిల్లా మలేరియా అధికారిని సాహితి, తహసీల్దార్లు సరిత, శ్రీదేవి, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ శంకరయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారిణి నాగిని, కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు షహనాజ్, బాషా, అలక సరిత, సాయి, లలిత, కె. సరిత, సుగుణమ్మ, నాగవేణి, సులోచన తదితరులున్నారు.

ఆరోగ్య మహిళా పథకం ప్రారంభం

అనంతగిరి : రాష్ట్ర వ్యాప్తంగా మహిళ సంక్షేమం కోసమే ఆరోగ్య మహిళా పథకాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆసుపత్రుల్లో మహిళల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ కిషోర్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.నిరంజన్, డా.కళ్యాణ్ చక్రవర్తి, సర్పంచ్ మందడి వీరమ్మరంగారెడ్డి, ఎంపీపీలు చింతా కవితారాధారెడ్డి, చుండూరి వెంకటేశ్వరరావు, యాతాకుల జ్యోతిమధుబాబు, ఎంపీటీసీ కొత్త జానకమ్మ నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి : కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కుక్కల దాడిలో దూడ మృతి

హుజూర్‌నగర్‌రూరల్ : వీధి కుక్కల దాడిలో గేదె దూడ మృతి చెందిన సంఘటన మండలంలోని లక్కవరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్కవరంలో మొల్ల సౌభాగ్యంకు చెందిన గేదే మంగళవారం రాత్రి పశువుల కొట్టంలో కట్టేసి ఉంది. దీంతో ఆ దూడపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందింది. గ్రామంలో వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉందని, చిన్నారులు వీధుల్లో ఆడుకునే సమయంలో దాడులు చేసే అవకాశం ఉందని గ్రామస్తులు అంటున్నారు. పాలకులు, అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.